




తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
# విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



సంపుటి-4 సంచిక-334 | హైదరాబాద్ | సంపాదకులు బి. అనిల్ కుమార్ | సోమవారం 17, మార్చి 2025 | హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-


## పొట్టిశ్రీరాములు పేరు మార్చాల్సిన అవసరం ఏముంది

- ట్యాంక్ బండ్‌పై ఆంధ్రుల విగ్రహాలు తొలగిస్తారా?
- నీలం సంజీవరెడ్డి,కోట్ల విజయభాస్కర్ పేర్లను తొలగించే దమ్ముందా
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం



అక్షర విజేత, కరీంనగర్

పొట్టి శ్రీరాములు పేరిటనున్న తెలుగు విశ్వవిద్యాలయానికి ఆ పేరును తొలగిస్తూ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడంపట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్య పట్టణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేశారు.అనంతరం మాట్లాడుతూ పొట్టిశ్రీరాములు గొప్ప దేశభక్తుడు, గాంధేయవాది, స్వాతంత్ర్య సమరయోధుడని ఆర్యవైశ్యుల ఆరాధ్య నేత అని కొనియాడారు. అట్లాంటి గొప్ప నేత పేరును మార్చాల్సిన అవసరం ఏముందన్నారు. సురవరం ప్రతాపరెడ్డి అంటే మాకు గౌరవముందని, తెలుగు భాష ఉన్నతికి క్రుషి

-మిగతా2లో



## హైదరాబాద్‌తో పోటీ పడేలా
# వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం

- ఓరుగల్లు గొప్ప చైతన్యం కలిగిన ప్రాంతం
- రూ.102.1 కోట్లతో మహిళాశక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలకు మంజూరు
- ఏడు ఆర్టీసీ బస్సులను లబ్ధిదారులకు అందజేత
- స్టేషన్ ఘనపూర్ శివారు శివునిపల్లిలో ప్రజాపాలన సభకు సీఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..





## ఉస్మానియాలో ఆందోళనలకు రెడ్ ఫ్లా

అక్షర విజేత, హైదరాబాద్:

ఉస్మానియా విశ్వవిద్యాలయం క్యాంపస్ పరిధిలో ధర్నాలు, ఆందోళనలు, నిరసనలు చేయడం ఇక నిషేధం. ఈ మేరకు సర్క్యులర్ జారీ అయింది.యూనివర్శిటీ పరిదిలోని వివిధ శాఖలు, విభాగాలు, కళాశాలలు, స్టడీ సెంటర్లు, పరిపాలనా భవనాల్లో ఈ నిషేధం వర్తిస్తుంది.విద్యార్థులు తరచూ ఆందోళనలు, నిరసన ప్రదర్శనలు, ధర్నాల్లో పాల్గొంటోండటం, ఇలాంటి కార్యక్రమాలకు పిలుపునివ్వడం వల్ల

-మిగతా2లో


## పాక్‌లో మిలిటరీ కాన్వాయ్‌పై మిలిటెంట్ల దాడి..ఐదుగురు మృతి



అక్షర విజేత, హైదరాబాద్:

పాకిస్థాన్‌లో సైనికులు ప్రయాణిస్తున్న మిలిటరీ కాన్వాయ్‌పై బాంబు దాడి జరిగింది. ఆదివారం బలూచిస్థాన్‌లోని నోష్కిలో ఈ పేలుడు చోటు చేసుకొంది. ఈ దాడిలో ఐదుగురు సైనికులు ప్రాణాలు కోల్పోగా.. మరో 12 మందికి తీవ్ర గాయాలైనట్లు మీడియా కథనాలు

-మిగతా2లో



## ఐఎస్ఎస్ ను చేరుకున్న క్రూ-10

అక్షర విజేత, హైదరాబాద్:

అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీత విలియమ్స్, బుచ్ విల్మోర్ లు ఎట్టకేలకు భూమికి తిరిగి రానున్నారు. వారిని తీసుకొచ్చేందుకు వెళ్లిన క్రూ 10 షిప్ ఆదివారం ఉదయం 9:37 గంటలకు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)తో విజయవంతంగా అనుసంధానమైంది. క్రూ 10 లో వెళ్లిన నలుగురు వ్యోమగాములకు సునీత విలియమ్స్, బుచ్ విల్మోర్ లు స్వాగతం పలికారు. వీరిద్దరి స్థానంలో ప్రస్తుతం వెళ్లిన నలుగురు వ్యోమగాములు ఐఎస్ఎస్ లో పనిచేయనున్నారు. క్రూ 10 మిషన్ లో సునీత, బుచ్ లు భూమికి తిరిగి రానున్నారు. ఈ నెల 19న వారు భూమిపై ల్యాండవుతారని అనధికారిక సమాచారం.

## ఏడో గ్యారెంటీకి కూడా రేవంత్ ఘోరీ

- ఆందోళనలపై నిషేధం జారీచేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే
- ఎమర్జెన్సీ రోజులను గుర్తుచేస్తోంది
- సింగరేణి సంస్థ ప్రైవేటీకీకరణకు ఇది తొలి అడుగు ..
- విద్యార్థులు తినే భోజనంలో బ్లేడ్లు దర్శనం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



అక్షర విజేత, హైదరాబాద్:

ఆరు గ్యారెంటీలను అటకెక్కించిన కాంగ్రెస్ సర్కారు ఏడో గ్యారెంటీకి కూడా ఏడాదిన్నరలోనే ఘోరీ కట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో విద్యార్థుల ఆందోళనలపై నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీచేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని తెలిపారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా లో ట్వీట్ చేశారు.

-మిగతా2లో



## తుఫాన్ బీభత్సం.. అమెరికాలో 34 మంది మృతి

అక్షర విజేత, వాషింగ్టన్:

అగ్రరాజ్యం అమెరికాను టోర్నడోలు వణికిస్తున్నాయి. వివిధ రాష్ట్రాలలో పెనుగాలులు విధ్వంసం సృష్టించాయి. వంద కిలోమీటర్ల వేగంతో వీస్తున్న గాలులకు ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. రోడ్లపై వెళుతున్న వాహనాలు బోల్తాపడ్డాయి. రోడ్లు ధ్వంసమయ్యాయి. పలు రాష్ట్రాల్లో ఇప్పటి వరకు 34 మంది మృత్యువాత పడ్డారని

-మిగతా2లో

# ఏడో గ్యారెంటీకి కూడా రేవంత్ ఘోరీ

ఆరు గ్యారెంటీలను అటకెక్కించిన కాంగ్రెస్ సర్కారు ఏడో గ్యారెంటీకి కూడా ఏడాదిన్నరలోనే ఘోరీకట్టింది. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో విద్యార్థుల ఆందోళనలపై నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీచేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే. ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్య పాలన అందిస్తానన్న ముఖ్యమంత్రి, నిరసనలపై ఉక్కుపాదం మోపడం అత్యంత దుర్మార్గమైన చర్య.ప్రజాపాలనలో నిరసన తెలిపే హక్కును కాపాడాతామని అభయహస్తం మేనిఫెస్టోలోని మొదటి పేజీ, మొదటి లైన్ లోనే ఇచ్చిన హామీ ఏమైందో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి.

ఉస్మానియా వర్సిటీ విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం రోడెక్కకూడదని అల్టిమేటం జారీచేయడం ఇందిరమ్మ రాజ్యంలోని ఎమర్జెన్సీ రోజులను గుర్తుచేస్తోంది

విద్యార్థులు తినే భోజనంలో ఇటీవల పురుగులే కాకుండా ఏకంగా బ్లేడ్లు కూడా దర్శనమిచ్చిన ఇటీవలి సంఘటన సర్కారు నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలిచిందిఅలాంటి దారుణాలు పునరావృతం కాకుండా చూడాల్సింది పోయి విద్యార్థులను అణచివేయాలని చూడటం అన్యాయం. నిర్బంధ పాలనతో విశ్వవిద్యాలయం విద్యార్థుల గొంతునొక్కే ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించే ప్రసక్తే లేదు

తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థుల పట్ల కాంగ్రెస్ సర్కారు అనుసరిస్తున్న నిరంకుశ వైఖరిని ఇప్పటికైనా మార్చుకోకపోతే నియంత పాలనకు గుణపాఠం తప్పదు. జై తెలంగాణ అంటూ ట్వీట్ చేశారు

**సింగరేణి సంస్థ ప్రైవేటీకీకరణకు ఇది తొలి అడుగు ..**

సింగరేణిలో అత్యంత కీలక పోస్టులను ప్రైవేటు కాంట్రాక్టు పద్ధతిలో నియమించడంపట్ల కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ చెప్పిందే నిజమవుతున్నదని, కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణ కొంగుబంగారమైన సింగరేణి సంస్థను ప్రైవేటుకు కట్టబెట్టే కుట్ర అక్షర సత్యమని తేలిపోయిందన్నారు. ఇప్పటికే రెండు బొగ్గు బ్లాక్లులను ప్రైవేటుపరం చేసి, ఇప్పుడు ఉన్నతస్థాయి ఉద్యోగాలను కూడా ప్రైవేటుకు కట్టబెట్టడం, ముంచుకొస్తున్న ముప్పుకు మరో ప్రమాద హెచ్చరిక అప్రైవేటుని చెప్పారు.దేశంలోనే వందేండ్ల చరిత్ర కలిగిన తొలితరం ప్రభుత్వరంగ సంస్థను బలోపేతం చేయాల్సింది పోయి నిర్వీర్యం చేసి నీరుగార్చే కుతంత్రాలు కార్మికుల హక్కులకు మరణ శాసనాలేనని తెలిపారు. లాభాల పంట పండించి దేశ విద్యుత్ అవసరాలు తీర్చడంలో మూలస్తంభంలా నిలిచినందుకు సింగరేణి సంస్థకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే రిటర్న్ గిఫ్ట్.. ప్రైవేటైజేషనేనా అని ప్రశ్నించారు.

తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన సింగరేణిని కాపాడుకునేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జంగ్ సైరన్ మోగిస్తామని చెప్పారు. కార్మికుల సంఘటిత శక్తిలో ఉన్న బలాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చవిచూపిస్తామన్నారు

# ఉస్మానియాలో ఆందోళనలకు రెడ్ ఫ్లాగ్



యూనివర్శిటీ కార్యకలాపాలు సజావుగా సాగట్లదేని, ఆటంకం కలుగుతోందని అధికారులు భావిస్తోన్నారు.పరిపాలన, విద్యాపరమైన చర్యల్లో అడుగు ముందుకు పడట్లేదని చెబుతున్నారు.కొన్ని, కొన్ని సందర్భాల్లో భద్రతాపరమైన ఆందోళనలు సైతం తలెత్తుతోన్నాయని యూనివర్శిటీ ఉన్నతాధికారులు నిర్ణయానికొచ్చారు. ఇలాంటి ఘటనలను నివారించడానికి యూనివర్శిటీ క్యాంపస్ ప్రాంగణంలో కఠిన నియమ నిబంధనలను అమలు చేయాల్సిన అవసరం ఉందని వెల్లడించారు.విశ్వవిద్యాలయ భవనాల్లోకి అనధికారికంగా ప్రవేశించడం, ధర్నాలు, ఆందోళనలు, నిరసన ప్రదర్శనలను నిర్వహించడం, పరిపాలనా లేదా విద్యాపరమైన కార్యకలాపాలకు ఆటంకం కలిగించే నినాదాలు చేయడం వంటి కార్యకలాపాలను నిషేధించినట్లు వెల్లడించింది.ఈ మేరకు రిజిస్ట్రార్ ఓ సర్క్యులర్‌ను జారీ చేశారు.యూనివర్శిటీ అధికారులు, సిబ్బందిని తమ విధులను నిర్వహించకుండా అడ్డుకోవడాన్ని ఇందులో చేర్చారు. అధికారులపై దుర్భాషలాడటం, అసభ్యకరమైన లేదా అవమానకరమైన భాషను ప్రయోగించడాన్ని నిషేధం జాబితాలో తీసుకొచ్చారు. విద్యార్థులు ఎదుర్కొనే నిర్దుష్టమైన సమస్యలను పరిష్కరించడానికి యూనివర్శిటీ అధికార యంత్రాంగం కట్టుబడి ఉందని తేల్చి చెప్పింది. విద్యార్థుల నిజమైన సమస్యలను పరిష్కరించే విషయంలో రాజీపడబోమని పేర్కొంది. అలాంటి ఇబ్బందులను ఎదుర్కొంటోన్న విద్యార్థులు సంబంధిత అధికారులను సంప్రదించడం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపింది.

# పాక్‌లో మిలిటరీ కాన్వాయ్‌పై మిలిటెంట్ల దాడి..ఐదుగురు మృతి

పేర్కొన్నాయి. అధికారులు జరిపిన ప్రాథమిక దర్యాప్తులో దీనిని ఆత్మాహుతి దాడిగా గుర్తించారు. ఈ విషయాన్ని నోష్కి స్టేషన్ హౌస్ ఆఫీసర్ వెల్లడించారు. పాకిస్థాన్‌లో సైనికులు ప్రయాణిస్తున్న మిలిటరీ కాన్వాయ్‌పై బాంబు దాడి జరిగింది. ఆదివారం బలూచిస్థాన్‌లోని నోష్కిలో ఈ పేలుడు చోటు చేసుకొంది. ఈ దాడిలో ఐదుగురు సైనికులు ప్రాణాలు కోల్పోగా.. మరో 12 మందికి తీవ్ర గాయాలైనట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. అధికారులు జరిపిన ప్రాథమిక దర్యాప్తులో దీనిని ఆత్మాహుతి దాడిగా గుర్తించారు. ఈ విషయాన్ని నోష్కి స్టేషన్ హౌస్ ఆఫీసర్ వెల్లడించారు. మరోవైపు, ఈ పేలుడులో 90 మంది సైనికులను చంపినట్లు బలోచ్ లిబరేషన్ ఆర్మీ ఓ ప్రముఖ మీడియాకు మెయిల్ పంపింది. "బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ)కు చెందిన ఫిదాయీ యూనిట్ 'మజీద్ బ్రిగేడ్' కొన్ని గంటల క్రితం నోష్కి సమీపంలోని పాక్ మిలిటరీ కాన్వాయ్‌ని లక్ష్యంగా చేసుకుంది. దానిలో ఎనిమిది బస్సులు ఉన్నాయి. పేలుడు వల్ల ఒక వాహనం పూర్తిగా ధ్వంసమైంది. పేలుడు సంభవించిన తర్వాత బీఎల్ఏకు చెందిన ఫతే స్క్వాడ్ వెంటనే మరో బస్సును చుట్టుముట్టింది. దానిలో ఉన్న సైనికులను హతమార్చింది. మా విరోధుల మరణాల సంఖ్య 90కి చేరింది" అని పేర్కొంది. కాగా.. ఇటీవల పాక్‌లోని బలోచిస్థాన్‌లో ప్రయాణికుల రైలును వేర్పాటువాద ఈ మిలిటెంట్లు హైజాక్ చేసిన సంగతి తెలిసిందే. మొత్తం 400 మంది ప్రయాణిస్తున్న ఈ రైలుపై దాడికి తెగబడ్డారు. ప్రయాణికులను బందీలుగా మార్చి పలువురి ప్రాణాలు తీశారు. ఈ ఘటన జరిగిన అతి కొద్ది కాలంలో మరో దాడికి పాల్పడ్డారు. ఈ పేలుడులో ఐదుగురు సైనికులు మృతి చెందినట్లు లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి తెలిపారు.


# తుఫాన్ బీభత్సం.. అమెరికాలో 34 మంది మృతి



అధికారులు తెలిపారు. కెనడా నుంచి టెక్సస్ వైపు గంటకు 130 కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. టోర్నడోల ధాటికి మిస్సోరీలో 12 మంది, ఆర్కన్సాస్‌లో ముగ్గురు, కాన్సాస్‌లో 8 మంది, మిస్సిస్సిప్పీలో ఆరుగురు, టెక్సస్‌లో నలుగురు మరణించారు. ఆర్కన్సాస్‌లో 29 మందికి పైగా గాయపడ్డారు. కార్చిచ్చులు చెలరేగడంతో ఓక్లహోమా, మిస్సోరీ, న్యూ మెక్సికో, టెక్సస్, కాన్సస్‌లలో ఆయా ప్రాంతాల నుంచి జనాలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. మిన్నెసోటా, సౌత్ డకోటాలోని పలు ప్రాంతాలకు మంచు తుఫాన్ ముప్పు ఉందని అధికారులు హెచ్చరించారు.

# రాజవంశీకుడు మహారాణా ప్రతాప్ సింగ్ వారసుడు కన్నుమూత

**అక్షర విజేత, హైదరాబాద్:**



రాజవంశీకుడు మహారాణా ప్రతాప్ సింగ్ వారసుడు అర్వింద్ సింగ్ మేవార్ కన్నుమూశారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఇవాళ రాజస్థాన్‌లోని సిటీ ప్యాలెస్‌లో చనిపోయినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. రంజీల్లో రాజస్థాన్ కెప్టెన్‌గా వ్యవహరించారు. పూర్వీకుల ఆస్తులపై న్యాయపోరాటం చేస్తూ మేవార్ ఫ్యామిలీ ఇటీవల వార్తల్లో నిలిచింది. రేపు అర్వింద్ సింగ్ అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబసభ్యులు తెలిపారు.

# పొట్టిశ్రీరాములు పేరు మార్చాల్సిన అవసరం ఏముంది ?



చేశారన్నారు. తెలుగు భాషాభివృద్ధికి ప్రభుత్వం చేసే కార్యక్రమాలకు ఆయన పేరును పెట్టుకుంటే అభ్యంతరం లేదన్నారు.

కానీ పొట్టి శ్రీరాములు తొలగించి అవమానించడం కరెక్ట్ కాదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తన కులాభిమానంతోనే పొట్టి శ్రీరాములు పేరును తొలగించి సురవరం ప్రతాపరెడ్డి పేరును ప్రతిపాదించారన్నారు. సీఎం తీరు దేశభక్తులు, స్వాతంత్ర్య సమరయోధులతో పాటు ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందన్నారు. పొట్టి శ్రీరాములంటే ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం ఆమరణ నిరాహారదీక్ష ప్రాణాలర్పించిన అమరజీవి మాత్రమే కాదని,గొప్ప దేశభక్తుడన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడని, మంచి ఉద్యోగం, ఆస్తిపాస్తులను వదిలేసుకుని దేశం కోసం పోరాడిన వ్యక్తి అన్నారు. మహాత్మాగాంధీజీ ఇష్టమైన వ్యక్తి. 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించాడన్నారు. సత్యాగ్రహ్, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 3సార్లు జైలుశిక్ష అనుభవించాడని, హరిజనోద్యమం కోసం అనేక పోరాటాలు చేసిన నాయకుడన్నారు. మహనీయులను కాంగ్రెస్ పార్టీకి అవమానించడం అలవాటుగా మారిందన్నారు.ఆనాడు అంబేద్కర్ ను కూడా అడుగడుగునా అవమానించిందన్నారు. ఎన్టీఆర్ పార్క్ కు ఆయన పేరును తొలగించే దమ్ముందా, కాసు బ్రహ్మానందరెడ్డి, నీలం సంజీవరెడ్డి పేరిట ఉన్న పార్కులకు వాళ్ల పేర్లను తొలగించే దమ్ముందా.. కోట్ల విజయభాస్కర్ పేరిట ఉన్న స్టేడియంకు ఆ పేరును తొలగించే దమ్ముందా అని అంతేందుకు ట్యాంక్ బండ్ పై అనేక మంది ఆంధ్రుల విగ్రహాలున్నాయని,వాటిని కూడా తొలగిస్తారా అని ప్రశ్నించారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దుకుని పొట్టిశ్రీరామలు పేరును యధాతథంగా తెలుగు విశ్వవిద్యాలయానికి కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అట్లాగే ఆర్యవైశ్య సమాజానికి, దేశభక్తులందరికీ సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు నగనూరి రాజేందర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌తో పోటీ పడేలా వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం



**అక్షర విజేత జనగామ ప్రతినిధి:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా రూ.800కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. రూ.102.1 కోట్లతో మహిళాశక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలకు మంజూరు చేసిన ఏడు ఆర్టీసీ బస్సులను లబ్ధిదారులకు అందజేశారు.ఓరుగల్లు గొప్ప చైతన్యం కలిగిన ప్రాంతమని, తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి జిల్లా ప్రజలు, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు ఎంతో కీలకమైన పాత్ర పోషించారని గుర్తుచేశారు.వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయడంలో భాగంగా ఔటర్ రింగ్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇతర అభివృద్ధి పనుల కోసం రూ.6500కోట్లు మంజూరు చేశామని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం వరంగల్‌కు విమానాశ్రయం తెచ్చామని, కాజీపేట డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు.

స్టేషన్ ఘనపూర్ శివారు శివునిపల్లిలో ప్రజాపాలన సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శివునిపల్లి కేంద్రం నుంచి విర్చువల్‌గా ప్రారంభించారు. రూ.102.1కోట్లతో మహిళాశక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలకు మంజూరు చేసిన 7 ఆర్టీసీ బస్సులను ముఖ్యమంత్రి లబ్ధిదారులకు అందజేశారు.ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన 48,717 మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలపై వడ్డీ రాయితీగా 92 కోట్ల 74 లక్షల చెక్కును అందజేశారు. జనగామ జిల్లాలోని 1289 సంఘాలకు రూ.100.93 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి అందజేశారు.దేవాదుల ఎత్తిపోతల పథకం ఫేజ్-2లో భాగంగా రూ.148.76 కోట్లతో ఆర్ఎస్ ఘన్‌పూర్ ప్రధాన కాలువ సీసీ లైనింగ్ పనులు, రూ.25.6 కోట్ల వ్యయంతో స్టేషన్‌ఘన్‌పూర్ నియోకవర్గంలో 750 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారు.ఈ సందర్భంగా "ప్రజాపాలన ప్రగతి బాట సభ"లో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా పాల్గొన్నారు.ఇక ప్రజాపాలన బహిరంగ సభలో మాట్లాడుతూ.. ఏనాడైన గత ప్రభుత్వం మహిళలను ఆదుకుందా.. మహిళలకు వడ్డీలేని రుణాలు ఇచ్చిందా.. అస్సలు పట్టించుకుందా అని ప్రశ్నించారు. అసెంబ్లీకి రాకుండా కేసీఆర్ రూ.58 లక్షలు జీతం తీసుకున్నాడన్నారు. మా అప్పులు ఎలా పెరిగాయి.. మీకు లక్ష కోట్లు ఆస్తులు ఎలా వచ్చాయి అని ప్రశ్నించారు.రాష్ట్రం కోసం సర్వం త్యాగం చేసిన ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ గార్లు జాతిపితలు అవుతారు.. కానీ.. తెలంగాణను దోచుకున్న వ్యక్తి జాతిపిత ఎలా అవుతాడని మండిపడ్డరు. కేసీఆర్ అన్నింటికి బకాయిలు పెట్టి వెళ్లాడన్నారు.మా ప్రభుత్వం వచ్చాకే వరంగల్ కు ఎయిర్ పోర్ట్ వచ్చిందని.. వరంగల్ కు ఔటర్ రింగ్ రోడ్డు కూడా మా ప్రభుత్వం వచ్చాకే వచ్చిందన్నారు. అంతే కాదు.. మా ప్రభుత్వం వచ్చాకే కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వచ్చిందన్నారు. రైతురుణమాఫీ చేసినందుకు నాపై కోపం ఉంటుందా..? లక్ష కోట్లు సంపాదించే నైపుణ్యం ఏంటో మా యువతకు నేర్పాలన్నారు.కాగా, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో రూ.630.27 కోట్లతో ప్రారంభించిన అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి ప్రారంభించారు. రూ.200 కోట్లతో జాఫర్‌గఢ్ మండలంలోని కోనాయాచలం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, రూ.5.5 కోట్లతో ఘన్‌పూర్‌లో డిగ్రీ కాలేజీ, రూ.45. 5 కోట్లతో 100 పడకల ఆస్పత్రి, రూ.26 కోట్లతో ఇంటిగ్రేటెడ్ డివిజనల్ లెవల్ ఆఫీస్ కాంప్లెక్స్, రూ.148.76 కోట్లతో దేవాదుల రెండో దశ, ఘన్‌పూర్ ప్రధాన కాలువ లైనింగ్ పనులు, 512 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, పలు రహదారుల విస్తరణ, సబ్ స్టేషన్ల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులను ప్రారంభించారు.

## జాతీయ మహిళా ప్రతిష్ఠాత్మక అవార్డుకు ఎంపికైన మహిళా న్యాయవాది అల్లే వనిత

**అక్షర విజేత, రాయికల్:**



మహిళా హక్కుల కోసం తనవంతు కృషి చేస్తానని మహిళా న్యాయవాది అల్లే వనిత తెలిపారు. రాయికల్ మండల కేంద్రానికి చెందిన ఆల్లె వనిత మహిళా న్యాయవాది కి న్యాయ రంగంలో విశేషంగా రాణిస్తూ మహిళా హక్కుల కోసం కృషి చేస్తున్నందుకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం-2025 సందర్భంగా శ్రీలంబోదర కల్చరల్ అకాడమీ కరీంనగర్ ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో 'జాతీయ మహిళా ప్రతిష్టాత్మక అవార్డుకు' ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా వనిత మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ప్రథమ స్థానంలో ఉండాలన్నారు. న్యాయవాది వనిత ఎంపిక పట్ల పలువురు న్యాయవాదులు, విద్యావేత్తలు, ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తూ జగిత్యాల జిల్లాకు గర్వకారణమని కొనియాడారు.

## హైదరాబాద్ బిర్యాని హొటల్ ప్రారంభించిన ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**

నారాయణాఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట్ మండలం కంగ్టి మండల్ చప్తా కే కు చెందిన మోహన్ నూతన హైదరాబాద్ బిర్యానీ సెంటర్ ను ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్ ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నారాయణ గౌడ్, రాజేందర్ గౌడ్, నాగల్ గిద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మానిక్ రావు పాటిల్, పున్నయ్య, పెరుమాండ్ల గౌడ్, రాంచందర్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు జహంగీర్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భాను గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే...



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**

పెద్ద శంకరంపేట్ మండలంలోని ఉత్తులుర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ కి కంటి శాస్త్ర చికిత్స జరిగినందున ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆయనతోపాటు మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, సీనియర్ నాయకులు సిద్ధ మాణిక్ రెడ్డి, బూత్కారి సుభాష్, ఉతులూరు పార్టీ అధ్యక్షులు దుర్గేష్, వేణు గౌడ్, చెప్పా అంజయ్య, మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నిధుల మంజూరుకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ : సంజయ్ కుమార్

**అక్షర విజేత, రాయికల్:**

రాయికల్ మండలం కొత్తపేట గ్రామంలోని అంబేద్కర్ సంఘ సభ్యులు జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డా: సంజయ్ కుమార్ ను కలిసి తమ సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అంబేద్కర్ సంఘ సభ్యులకు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. సంఘ సభ్యులతో పాటు కొత్తపేట గ్రామ మాజీ సర్పంచ్ రాజేశం తదితర నాయకులు పాల్గొన్నారు.



# రూ.200 కోట్ల"సమీకృత విద్యా సముదాయ భవనం" మంజూరు

**'విద్యా కేంద్రంగా' జగిత్యాలను నిలుపుతున్నాం**

**జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే డా: కె.సంజయ్ కుమార్**





**అక్షర విజేత, రాయికల్:**

జగిత్యాల నియోజకవర్గంలో జగిత్యాల ను 'విద్యా కేంద్రం'గా నిలబెడతామని ఎమ్మెల్యే డా:సంజయ్ కుమార్ శంకుస్థాపనల కార్యక్రమంలో తెలిపారు.

రాయికల్ మండలం ఉప్పుమడుగు గ్రామంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో ఆదివారం 3 కోట్ల 25 లక్షల రూ:ల నిధులతో అదనపుతరగతి గదుల నిర్మాణానికి,అల్లిపూర్ గ్రామంలో 6 లక్షల రూ:ల నిధులతో సీ.సీ రోడ్డు నిర్మాణానికి జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కె .సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల వెనుకబడిన తరగతుల(ఎస్.సి) మహిళా డిగ్రీ కళాశాల మంజూరు తో 240 సీట్లు అందుబాటులో ఉన్నాయని, మహిళా డిగ్రీ కళాశాలకు స్వయం ప్రతిపత్తి సాధించడం జరిగిందని, రాయికల్ మండల కేంద్రానికి గ్రంథాలయాన్ని కూడా మంజూరు చేయడం జరిగిందని న్యాక్ సంస్థకు అనుబంధంగా అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ ఏ టి సి కేంద్రమును కూడా మందు చేశామని త్వరలో అది పూర్తవుతుందని అన్నారు. జగిత్యాల కు 200 కోట్లరూ:లతో 'సమీకృత విద్యా సముదాయ భవనం' మంజూర అయిందని ఈ సందర్భంగా తెలిపారు. నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలకు ప్రయోగశాలలు (సైన్స్ లాబ్స్) కూడా మంజూరు అయ్యాయని, జగిత్యాలకు మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, పొలాస వ్యవసాయ కళాశాల అభివృద్ధికి తనవంతు కృషి చేశాను.అన్ని దానాల కంటే ""విద్య దానం మహాదానమని""రాబోయే రోజుల్లో విద్యాభివృద్ధికి కృషి చేస్తాన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ రాజారెడ్డి, జగిత్యాల జిల్లా విద్యాధికారి రామ్ నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనిత, సింగ్, రాయికల్ మండల తహసిల్దార్ ఖయ్యూం, ఎం.పీ .ఓ ప్రిన్సిపల్ శోభారాణి, మండల గ్రామనాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ పిలుపు మేరకు చొప్పదండి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్,జగదీష్ రెడ్డిల దిష్టిబొమ్మ దహనం

**అక్షర విజేత,చొప్పదండి:**



తెలంగాణ రాష్ట్ర శాసనసభలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు కల్వకుంట్ల తారక రామారావు, జగదీశ్ రెడ్డిలు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల ప్రవర్తించిన తీరును నిరసిస్తూ పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ పిలుపుతో చొప్పదండి శాసనసభ్యులు డా. మేడిపల్లి సత్యం సూచన తో చొప్పదండి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు ఆధ్వర్యంలో కేటీఆర్, జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మల దహనం చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న దళిత సామాజిక వర్గానికి చెందిన నాయకుడు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ప్రవర్తించిన తీరు, వారు మాట్లాడిన మాటలు వారి అహంకారనికి నిదర్శనమన్నారు. దళితుడు స్పీకర్ స్థానంలో కూర్చోవడాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు జీర్ణించుకోవడం లేదని ఇప్పటికైన వారి ప్రవర్తన మార్చుకోవాలని లేకుంటే ప్రజాక్షేత్రంలో వారికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమారెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరిమహేష్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పురం రాజేశం, మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, నాయకులు ముద్దం తిరుపతి, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, మునిగాల సుధాకర్ గౌడ్, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, మావురపు రాములు, గుర్రం రాజేందర్ రెడ్డి, పెరుమాండ్ల రవీందర్, ఈర్ల స్వామి, చిలుముల స్వప్న, గర్షకుర్తి సునీత, గోస్కుల కొమురెల్లి, వెల్మ కృష్ణారెడ్డి, నల్లాల అఖిల్, గడమల్ల గంగారాం, మారం శ్రీనివాస్ యాదవ్, కట్టెకోల లక్ష్మణ్, చాంద్ పాషా, కొట్టె చందు, రవీందర్ రెడ్డి, రజాక్, జహంగీర్, పాలూరి ప్రసాద్, లింగంపల్లి మల్లయ్య, బత్తిని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# దళితుల పట్ల చిన్నచూపు చూస్తున్న బిఆర్ఎస్ నాయకుల తీరు మార్చుకోవాలి



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**

మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో టి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పటోళ్ల సంజీవరెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షట్కర్, ఆదేశాల మేరకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారి పట్ల టమ బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీలో ఏక వచనంతో మాట్లాడి సభ మర్యాదలను మంట తెలిపారు అలాగే బీఆర్ఎస్ పార్టీ ఒక దళిత నాయకుడు సభాపతిగా ఉండడం ఇష్టం లేక వారు ఓర్వలేక దళిత నాయకులపై మరియు దళితులపై చిన్న చూపు చూస్తున్న ఈ బిఆర్ఎస్ పార్టీ నాయకుల తీరును నిరసిస్తూ కేటీఆర్ మరియు జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను పెద్దశంకరపేట మండల పట్టణ చౌరస్తాపై ధగనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు రాయిని మధుసూదన్ మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు దళితుల పట్ల చిన్నచూపు మానుకోవాలని గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి దళితులను చిన్నచూపు చూసిందని ఏకవచనం వ్యాఖ్యలు మానుకోవాలని లేనిచో మునుముందు ప్రభావాలు తీవ్రంగా ఉంటాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పేట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, మెదక్ జిల్లా మహిళా అధ్యక్షురాలు భవాని నరసింహ చారి,రాజేందర్ గౌడ్, నారా గౌడ్, సుభాష్ గౌడ్, దాచా సంగమేశ్వర్, సాయి రెడ్డి, సత్యనారాయణ దొర, పెర్మల్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు హరిప్రసాద్ రెడ్డి. జాంగిర్, భాను గౌడ్, మహేష్ గౌడ్,మండల పరిధిలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో

# పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**

పెద్ద శంకరంపేట్ మండలంలోని ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించి.

శంకరంపేట్ మండలంలోని అన్ని గ్రామాలకు గత ప్రభుత్వంలో జమ్మికుంట, చీలపల్లి, ఆరేపల్లి, గోపన వెంకటాపూర్, కోళ్లపల్లి బూరుగుపల్లి నుండి దానం పల్లి వరకు, మాడిశెట్టిపల్లి, శివాయ పల్లి, వీరోజిపల్లి, కొత్తపేట గ్రామాలకు బీటి రోడ్లు మంజూరు చేయించామని కానీ ప్రస్తుత ప్రభుత్వం వాటన్నిటినీ క్యాన్సల్ చేసిందని ఒక్క కొత్తపేట కు మాత్రం మళ్ళీ కొత్త గా మంజూరు చేశారని చెప్పారు.మండలంలోని. కమలాపూర్, బూరుగుపల్లి, మల్కాపూర్ తండాలకు కూడా వీటి రోడ్లు మంజూరు చేయగా వాటన్నింటినీ కూడా క్యాన్సల్ చేశారని చెప్పారు కట్టెల వెంకటాపూర్ కు ఎన్నో సంవత్సరాల నుండి ఎవరు కూడా బీటి రోడ్డు మంజూరు చేయకున్న తాను మంజూరు చేసిన బీటీ రోడ్డు పనులను ఆపివేశారని చెప్పారు. దళితులకు గతం ప్రభుత్వంలో దళిత బంధు వచ్చి వారి అకౌంట్లో కొంత అమౌంటు మంజూరు అయి ఉన్న కానీ ప్రస్తుత ప్రభుత్వం దళితులకు చిన్న చూపు చూస్తుందని వాటిని వెంటనే విడుదల చేయాలని చెప్పారు.గత ప్రభుత్వంలో ప్రభుత్వ పట్టాలు పొందిన గృహలక్ష్మి పథకం కింద మంజూరు అయిన నిరుపేదల ప్రజలకు ఇందిరమ్మ



ఇండ్లు ఇవ్వాలని చెప్పారు .ప్రస్తుత ప్రభుత్వం ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిపోయిందని. మహిళలకు పూర్తిగా మోసం చేసిందని దుయ్యబట్టారు.

# నిలువురాళ్ల ఒక అద్భుతం మంత్రి జూపల్లి



**అక్షర విజేత కృష్ణ**

తెలంగాణ రాష్ట్ర పర్యాటక కేంద్రాల అభివృద్ధిలో భాగంగా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం ముడుమాల గ్రామ శివారులో నది పరివాహక ప్రాంతంలో అత్యంత ప్రాచుర్యం పొందిన బృహత్ శిలాయుగ నిలువురాల కట్టడముల ప్రాంతాన్ని తెలంగాణ రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సందర్శించారు .

అనంతరం డెక్కన్ హెరిటేజ్ ట్రస్ట్ ప్రతినిధులు వేద కుమార్ టీం సభ్యులు నిలువురాళ్ల కట్టడముల వివరాలను విశిష్టతను మంత్రి జూపల్లి కృష్ణారావుకి ,ఎమ్మెల్యే వాటి శ్రీహరికి ,కలెక్టర్ సిక్తా పట్నాయక్,ఎస్పీ యోగేష్ గౌతమ్ కి వివరించారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రదేశాల గుర్తింపు సంస్థ యూనిస్కో జాబితాలో నిలువురాళ్ల కట్టడం స్థానము పొందిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ 3000 సంవత్సరాల కిందట నిర్మితమైన ఇంతటి చారిత్రాత్మక ప్రదేశం మా మక్తల్ నియోజకవర్గంలో ఉండటం మా యొక్క అదృష్టమని ఇలాంటి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచాలని అందుకుగాను సరైన రోడ్డు వ్యవస్థ ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. తదనంతరం మంత్రి మాట్లాడుతూ ఇలాంటి చారిత్రాత్మక కట్టడం మన తెలంగాణలో ఉండటం అదృష్టం, ఇలాంటి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని సరైన రోడ్డు వ్యవస్థ ఏర్పాటు చేస్తామని తెలిపారు అలాగే యునొస్కో గుర్తింపు కు చోటు దక్కపోతుంది అని తెలిపారు. నిలువురాళ్లు ఉన్న భూమి పట్టభూమి అని అ భూమి యజమాని తో నీకు భూమి ఇస్తామని మరియు మార్కెట్ ధర కంటే అతి తక్కువగా ప్రభుత్వం కొని స్వాదినం చేసుకున్నారు అని గతం లో భూమి తో పాటు డబుల్ బెడ్రూమ్ ఇల్లు ఇస్తామని చెప్పారు ఇలాంటి చరిత్ర కలిగిన ప్రదేశం మా భూమిలో ఉండడం మాకు గర్వకారణం కాబట్టి భూమి యజమాని కు కూడా ప్రభుత్వం న్యాయం చేయాలని వారు తెలిపారు.

# హిందూవులు బలహీనపడితే దేశం బలహీనపడే అవకాశం ఉంది




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

దేశంలో ఇప్పటికే చాలా ప్రాంతాలలో హిందువులు మతం మారుతున్నారని, హిందూవులు బలహీనపడితే దేశం బలహీనపడే అవకాశం ఉందని తెలంగాణ, ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల హిందూ ధర్మ జాగరణ ప్రముఖ్ అమర లింగన్న అన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతవసంతాల ఉత్సవాలను పురస్కరించుకుని ఇందూర్ నగరంలోని గిరిరాజ్ కళాశాల మైదానంలో నగర ఆర్ఎస్ఎస్ శాఖల సంగమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హిందూ ధర్మ జాగరణ ప్రముఖ్ అమర లింగన్న హజరై మాట్లాడుతూ... ఆర్ఎస్ఎస్ అంటే క్రమశిక్షణకు మారుపేరు అన్నారు. సంఘ్ గురించి తెలుసుకోవాలంటే దాన్ని చూస్తే సరిపోదని , దీనిపై అవగాహన కలిగి ఉండాలని తల్లిదండ్రులు తమ పిల్లలకు

**హిందూ ధర్మ జాగరణ ప్రముఖ్ అమర లింగన్న**

హిందూ సంప్రదాయాలను ఎప్పటికప్పుడు గుర్తు చేయాలని అన్నారు. హిందూవులు ఆర్ఎస్ఎస్ పై విమర్శలు చేయడం బాధాకరం అన్నారు. హిందూ ధర్మం శ్రేష్ఠమైనది హిందువులు సంఘటితంగా ఉండాలి అన్నారు. లవ్ జిహాద్ లాంటి వాటిని ఎదుర్కోవడానికి మన కుటుంబాలను సమాయాత్తం చేయాలి అని తెలిపారు.. మత మార్పిడిలను నిరోధించాలని , జనాభా అసమతుల్యం దేశానికి పెను ప్రమాదమని హిందువులు జాగరూకులై ప్రతినిత్యం సంఘ శాఖలో భారతమాతను స్మరిస్తూ, దేశం కోసం పని చేయాలని పిలుపునిచ్చారు.





## మహిళా శక్తికి ఆదర్శం, సేవా స్ఫూర్తి

### 'ఉత్తమ మహిళా ఉద్యోగి' గా మెండె దివ్యశ్రీ ఎంపిక



**అక్షర విజేత,రాయికల్:**

రాయికల్ మండల ఉపాధి హామీ పథకం లో తన అద్భుతమైన సేవలను అందించిన అడిషనల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ (ఏ.పీ.వో) మెండె దివ్యశ్రీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా 'ఉత్తమ మహిళా ఉద్యోగి'గా ఎంపికయ్యారు.దివ్యశ్రీ తన కృషి,నిబద్ధత, పట్టుదలతో ఉపాధి హామీ పనులను సమర్థవంతంగా నిర్వహిస్తూ, మహిళా శక్తికి ఆదర్శంగా నిలిచారు.ఉపాధి హామీ పథకాన్ని గ్రామీణ ప్రాంతాల్లో విజయవంతంగా అమలు చేసి,అనేక కుటుంబాలకు ఉపాధి కల్పనలో కీలక భూమిక పోషించారు. దివ్యశ్రీ కి ఈ గుర్తింపు లభించడం ద్వారా, సమాజంలో మహిళా సాధికారతకు ఆమె చూపించిన మార్గదర్శకత్వానికి, సేవా స్ఫూర్తికి ఘనమైన ప్రతిఫలం లభించింది.ఈ సందర్భంగా ఆదివారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల శాసనసభ్యులు డా :సంజయ్ కుమార్,అదనపు (స్థానిక సంస్థలు)కలెక్టర్ బి.ఎస్ లత లు దివ్యశ్రీని మెమొంటో, శాలువతో సన్మానించారు.

## తెయూకి ఈశ్వరీబాయి పేరు పెట్టాలి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

తెలంగాణ యూనివర్సిటీకి ఈశ్వరీబాయి పేరుపెట్టాలని సీనియర్ దళిత నాయకుడు,సామాజిక ఉద్యమకారుడు బంగారు సాయిలు డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గ%-%హంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్ర తెలియని కొందరు లెఫ్ట్ పార్టీ ల నాయకులు యూనివర్సిటీకి ఈశ్వరీబాయి పేరు పెడతామంటే వ్యతిరేకించడం వారి అజ్ఞానాన్ని సూచిస్తోందని సాయిలు మండిపడ్డారు. సామాన్య దళిత కుటుంబంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగి ఇందిరా గాంధీ కుటుంబంలో సభ్యురాలిగా మెదిలి దళిత వర్గాన్ని జాతీయ స్థాయిలో చైతన్యపరిచిన మహాత్మురాలు, తెలంగాణ ఉద్యమకారిణి అయిన ఈశ్వరీబాయి అసెంబ్లీని గడగడలాడించారని,బహుజనుల బాగు కోసం ఆమె నిరంతరం కృషి చేశారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సక్కి విజయ్ కుమార్,ఉపాధ్యక్షుడు తాటి రాజు, నాయకులు కేశ్ పల్లి రవి,నగర అధ్యక్షుడు సక్కి చంద్రశేఖర్,జిల్లా కోశాధికారి మద్దెల సంతోష్,రత్నాకర్,మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి టిఎన్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## దళారుల చేతిలో అన్నదాత నిలువు దోపిడి

### -కష్టపడి పండించిన గింజలకు కన్నీళ్లే దిక్కు...

### -ఎవరికి చెప్పాలో తెలియక అన్నదాత దిగులు!



**అక్షరవిజేత మామడ :**

రైతుల కష్టం దళారుల పాలవుతుంది.దిగుబడులకు మద్దతు ధర పొందడంలో రైతన్నలు దగా పడుతున్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో రైతులు అరుంగాలాలు పంట చేలలో పస్తులు ఉంటూ పంటలు పండించడానికి అనేక కష్టాలు పడుతున్నారు. కానీ రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని దళారులు, వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. మొక్కజొన్న పంట కొనుగోలు చేయడానికి దళారులు కుమ్మక్కై మద్దతు ధరను తగ్గింపు చేస్తున్నారు.నేల తల్లిని నమ్ముకున్న రైతులు అప్పుల ఊబిలో కూరుకు పోతుండగా, దళారులు, వ్యాపారులు కోట్ల రూపాయలు అర్జిస్తున్నారు. వీరు నిర్ణయించిన ధరకు అమ్మడం తప్ప గత్యంతరం లేని దుస్థితి ఉంది. ఇదే బలహీనతను ఆసరాగా చేసుకొని రైతులను నిండా ముంచుతున్నారు. పక్కనే ఉన్న నిజామాబాద్ జిల్లాలో మొక్కజొన్న ఇతర పంటలను కొనుగోలు చేస్తున్న దళారులు కేవలం గోనె సంచి మాత్రమే తూకం వేస్తున్నారు. ఇక్కడి దళారులు రెండున్నర కిలోల తరుగు తీస్తూ తూకం వేయడం తో రైతులు కన్నీరు అవుతున్నారు. ఇప్పటికైనా దళారుల బారి నుంచి అన్నం పెట్టే రైతులను కాపాడవలసిన బాధ్యత ఎంతైనావుంది.



# జాతీయ మహిళా ప్రతిష్ఠాత్మక అవార్డుకు ఎంపికైన మహిళా న్యాయవాది అల్లే వనిత



**అక్షర విజేత, రాయికల్:**

మహిళా హక్కుల కోసం తనవంతు కృషి చేస్తానని మహిళా న్యాయవాది అల్లే వనిత తెలిపారు. రాయికల్ మండల కేంద్రానికి చెందిన అల్లె వనిత మహిళా న్యాయవాది కి న్యాయ రంగంలో విశేషంగా రాణిస్తూ మహిళా హక్కుల కోసం కృషి చేస్తున్నందుకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం- 2025 సందర్భంగా శ్రీలంబోదర కల్చరల్ అకాడమీ కరీంనగర్ ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో 'జాతీయ మహిళా ప్రతిష్టాత్మక అవార్డుకు' ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా వనిత మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ప్రథమ స్థానంలో ఉండాలన్నారు. న్యాయవాది వనిత ఎంపిక పట్ల పలువురు న్యాయవాదులు, విద్యావేత్తలు, ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తూ జగిత్యాల జిల్లాకు గర్వకారణమని కొనియాడారు.

# కుక్కలను అరికట్టేలా చర్యలు తీసుకోవాలి

## పిచ్చికుక్క బారి నుండి ప్రజలను కాపాడాలి

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**



జిల్లా కేంద్రంలోని 43 వార్డులో వీధి కుక్కలు విపరీతంగా పెరిగిపోయాయని వాటి నుండి ప్రజలను కాపాడాలని జిల్లా కేంద్రంలో ని 43 వ వార్డు వేణు నెహ్రు నగర్ సమీపంలో గత మూడు రోజులుగా వీధి కుక్కలు వీధుల్లో స్వైర విహారం చేస్తూ చిన్న పెద్ద తేడా లేకుండా దాడి పాల్పడుతున్నా. ఇదే విషయమై మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ ఎలాంటి చర్యలు చేపడతాలేరన్నారు.ఇంట్లో నుంచి బయటకు వెళ్లాలంటే ప్రజలు భయపడుతున్నారని తెలిపారు. గత మూడు రోజుల నుంచి ఆరుగురు పైన దాడి చేసి గాయాలు చేసిందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి కుక్కలను జమున నగర్ లో ఉన్న వీధి కుక్కల సెంటర్ కు తరలించాలన్నారు.

# దళిత స్పీకర్‌పై అనుచిత వాక్యాలు సరికావు

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనకయ్య గౌడ్

## జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బబ్బురి మల్లేశం గౌడ్



**అక్షర విజేత గజ్వేల్ :**

మర్కూక్ మండల కేంద్రంలో తెలంగాణ టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ఆదేశానుసారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనకయ్య గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బబ్బురి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను అవమానించే విధంగా వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి నీ తీవ్రంగా ఖండిస్తూ, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే%య% జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనకయ్య గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల దళిత ప్రజాప్రతినిధుల పట్ల అనుచితంగా, అవమానపరిచే విధంగా మాట్లాడడం సరికాదని అన్నారు. మండల కాంగ్రెస్ నాయకులు జగదీశ్వర్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ నినాదాలు చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి, పాములపర్తి గ్రామ మాజీ సర్పంచ్ తిరుమల్ రెడ్డి, మర్కూక్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, నరసన్నపేట గ్రామ శాఖ అధ్యక్షులు వుడెం తిరుపతిరెడ్డి దామరకుంట గ్రామ శాఖ అధ్యక్షులు పత్తి నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి,సత్యనారాయణ,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిభా పరీక్షలు నిర్వహించడం అభినందనీయం

## జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్

## యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు అభినందన సభ



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

యుఎస్ఎఫ్ఐ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రెస్ క్లబ్ లో గత నెల 16వ తేదీన నిర్వహించిన పదవ తరగతి ప్రతిభా పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన సభ నిర్వహించి, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ హాజరై మాట్లాడారు. యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే రకంగా ప్రతిభా పరీక్షలు నిర్వహించడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ ప్రతిభా పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అందరూ కూడా రానున్న పదవ తరగతి పరీక్షల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. రానున్న పదవ తరగతి బోర్డు పరీక్షలను ప్రశాంతత వాతావరణంలో రాయాలని, ఉజ్వలమైన భవిష్యత్తుకు మొదటి మెట్టుగా ఈ పదవ తరగతి ఉపయోగపడుతుందని కాబట్టి విద్యార్థులందరూ ఇప్పుడున్న సమయాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని తెలియజేశారు. మాజీ విద్యార్థి సంఘ నాయకులు, అడ్వకేట్ అన్వేష్ మాట్లాడుతూ విద్యార్థి సంఘాలుగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాటాలే కాకుండా ఇలాంటి ప్రతిభా పరీక్షలు కూడా నిర్వహించి విద్యార్థులని ఎప్పుడు ప్రోత్సహించడం జరుగుతుందని అందులో యుఎస్ఎఫ్ విద్యార్థి సంఘం చురుకైన పాత్ర పోషిస్తుందని కొనియాడారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్ద సూరి మాట్లాడుతూ గత నెల 16వ తేదీన నిజాంబాద్ జిల్లా వ్యాప్తంగా దాదాపు 3,000 మంది విద్యార్థులతో యూఎస్ఎఫ్ఐ ప్రతిభా పరీక్షను నిర్వహించడం జరిగిందని ఆ పరీక్షల్లో వివిధ స్కూల్స్ నుండి దాదాపు 40 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతికి ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా యుఎస్ఎఫ్ఐ అధ్యయనం,ఐక్యత,పోరాటం అనే నినాదాలతో విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమాలు నిర్వహిస్తూనే, విద్యార్థుల్లో భయాన్ని పోగొట్టడం కోసం, సృజనాత్మకతను వెలికి తీయడం కోసం, మానసిక ఉల్లాసాన్ని కల్పించడం కోసం అవగాహన సదస్సులు, ప్రతిభ పరీక్షలు, క్రీడలు,వ్యాసరచన పోటీలు, మహనీయుల జీవిత చరిత్రల పై సెమినార్లు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష కార్యదర్శులు గణేష్ పోషమైన మహేష్ మరియు యుఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు దుర్గా,వేణు,బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే దేశం ఒకే ఎన్నిక చారిత్రాత్మక నిర్ణయం

## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

భారతదేశ అభివృద్ధి కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీసుకుంటున్న ప్రాముఖ్యతగల సంస్కరణల్లో మరో చారిత్రాత్మకమైన నిర్ణయం "వన్ నేషన్,వన్ ఎలక్షన్" అని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. బీజేపీ ఇందూరు జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన వన్ నేషన్ వన్ ఎలక్షన్ వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఎన్నిక అమలయితే దేశానికి కలిగే ప్రయోజనాలను వివరించారు. సంపద,వ్యయ నియంత్రణ,ప్రతి ఎన్నిక కోసం ఖర్చుయ్యే వేల కోట్ల ప్రజా ధనం ఆదా అవుతుందన్నారు. అభివృద్ధి, తరచూ జరిగే ఎన్నికల వల్ల పాలనా పనులు అంతరాయమవకుండా,ప్రభుత్వం అభివృద్ధిపై పూర్తిగా దృష్టి సారించగలదని తెలిపారు. ఎన్నికల కమిషన్‌పై భారం తగ్గింపు , నిరంతర ఎన్నికల నిర్వహణ భారాన్ని తగ్గించడం ద్వారా సమర్థవంతమైన నిర్వహణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. వ్యవసాయ, అభివృద్ధి ప్రాజెక్టులకు ఊతం ,ఎన్నికల కోడ్ వల్ల అభివృద్ధి పనులు నిలిచిపోకుండా వేగంగా అమలు చేయగలుగుతామన్నారు. రాజకీయ స్థిరత్వం ,అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలు ఒకేసారి జరగడం వల్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం మెరుగుపడుతుందని తెలిపారు. ఈ వర్క్ షాప్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి,జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి నారాయణ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మల దహనం





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**



జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జగదీశ్వర్ రెడ్డి, కేటీఆర్ ల దిష్టిబొమ్మలను ఆదివారం ధర్నాచౌక్ లో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణులు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశంలో అసెంబ్లీ దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కేటీఆర్ ,జగదీశ్ రెడ్డిల దిష్టిబొమ్మలు దగ్ధం చేశామన్నారు. గత పది సంవత్సరాల కాలంలో కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీ దళితులను, గిరిజనులను, బీసీలను అవమానిస్తూనే ముందుకు వెళ్లిందని, ప్రస్తుతం అసెంబ్లీలో కేటీఆర్ బరితెగించి తన ఎమ్మెల్యేలతో కలిసి దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మున్ముందు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే గుణపాఠం చెప్తామని, దళితులు గిరిజనులు మీ అంతు చూస్తారని హెచ్చరించారు. ఖబడ్దార్ కేటీఆర్ గత 14 నెలలుగా అధికారం పోయిన నుండి కేటీఆర్ మాట్లాడుతున్న మాటలు అందరినీ అవమానించేలా ఉన్నాయని, మీ శాసనసభ్యుడు స్పీకర్ ను అవమానించి మాట్లాడితే దానిని నువ్వు సమర్థించడం అనేది కెసిఆర్ నుండి నీకు వచ్చిన దొర అహంకారమేనని,రాబోయే కాలంలో దళితులు గిరిజనులు మిమ్మల్ని మరింత పాతాళానికి తొక్కుతారని, వెంటనే స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీష్ రెడ్డి దానిని సమర్థించిన కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హంధాన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డీ రాజారెడ్డి, ఎన్ ఎస్ యుఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్ పాల్గొన్నారు

# సమాజానికి మంచి బాటను విశ్రాంత ఉద్యోగులు చూపాలి

- కోదాడ విశ్రాంత ఉద్యోగుల క్రీడా సాంస్కృతిక పోటీలు ఆదర్శనీయం..
- కుటుంబ సభ్యుల ఎడబాటుకు విశ్రాంత ఉద్యోగుల కార్యక్రమాలు ఆటవిడుపు...
- విద్యా ,వైద్యం, మౌలిక సదుపాయాలు సమాజానికి ఎంతో అవసరం..
- అర్హులకే ఉచిత పథకాలు అందించాలనేదే నా అభిప్రాయం..
- విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చేస్తా.
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఉద్యోగుల విశ్రాంత ఉద్యోగుల ఫ్రెండ్లీగా ప్రజా ప్రభత్వం.
- ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఒక్కటో తేదీనె పింఛన్లు, జీతాలు..
- హెల్త్ కార్డులు విశ్రాంత ఉద్యోగుల న్యాయమైన కోరిక.
- నేను ఒక విశ్రాంత ఉద్యోగినే.
- రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి
- నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్రస్థాయిలో క్రీడా సాహిత్య సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించడం ప్రశంసనీయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలో పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ సీతారామయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రీడా సాహిత్య సంస్కృతిక ఉత్సవాల ప్రారంభ సభ సమావేశంలోముఖ్య అతిదులుగా రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్గొండ ఎంపీ రఘు వీర్ రెడ్డి లతో కలిసి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో యువత కానీ పెద్దవాళ్లు కానీ క్రీడలకు సమయం కేటాయించే పరిస్థితుల్లో లేరన్నారు. గతం లో ఎమ్మెల్యేలకు కూడా క్రీడా పోటీలు ఉండేవని ప్రస్తుతం సమయం లేక క్రీడలు ఆడ లేకపోతున్నామని చెప్పారు.ఇటువంటి పరిస్థితుల్లో కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్రస్థాయిలో క్రీడా సాహిత్య సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించడం ఆదర్శనీయమన్నారు. ఉద్యోగులుగా సమాజానికి మూడు నాలుగు దశాబ్దాలు సేవలందించి ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యుల ఎడబాటు నుండి ఉపశమనం పొందేందుకు ఈ ఉత్సవాలు ఎంతో దోహద పడతాయన్నారు. ఆప్యాయత ప్రేమాభిమానాలు ఉన్న ఉద్యోగ చదువుల రీత్యా పిల్లలు తమతో ఉండే పరిస్థితి లేదన్నారు. గతంలో నీటిపారుదల శాఖ మంత్రిగా రోడ్డు రవాణా శాఖ మంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి కృషి




చేశానన్నారు.కోదాడ జడ్చర్ల, కోదాడ, ఖమ్మం,కొరివి రహదారుల ఏర్పాటుకు కృషి చేశానన్నారు.సమాజానికి విద్య వైద్యం తో పాటు, మౌళిక సదుపాయాలు ఎంతో ఆవశ్యకం అన్నారు. ఉచిత పథకాలు అర్హులకే ఇవ్వలనేది తన అభి ప్రాయం అన్నారు. బడ్జెట్ సమావేశాల అనంతరం విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర నాయకులతో సమావేశం ఏర్పరిచి అవసరమైతే ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యలన్నిటినీ పరిష్కరిస్తానన్నారు. సమాజం లో విశ్రాంత ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకం అన్నారు. విశ్రాంత ఉద్యుగుల పై అభిమానం తో ఎన్ని పనులు ఉన్న వదులుకొని సమావేశానికి వచ్చానన్నారు.ఉద్యోగుల, విశ్రాంత ఉద్యోగుల శక్తి ని తక్కువ అంచనా వేస్తే ఎక్కడ ఉంటారో తెలుస నీ విశ్రాంత ఉద్యోగుల సలహాలు సూచ తప్పకుండా పరిగణ లోకి తీసుకుంటామన్నారు.

తదుపరి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మా ప్రభుత్వం ఉద్యోగుల విశ్రాంతి ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని అన్నారు.విశ్రాంత ఉద్యోగులంతా తమ కుటుంబ సభ్యులైన అన్నారు తాను ఒక విశ్రాంతి ఉద్యోగినేనని తనకు కూడా సంఘంలో సభ్యత్వం ఇవ్వాలన్నారు గత ఎన్నికల్లో విశ్రాంత ఉద్యోగుల సంఘం పట్ల ప్రజా ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించిందని విశ్రాంత ఉద్యోగులకు రుణపడి ఉంటామన్నారు విశ్రాంత ఉద్యోగుల డిమాండ్లన్నీ న్యాయమైనవేనని పరిష్కరించేందుకు తప్పకుండా కృషి చేస్తానన్నారు ఎన్ని ఇబ్బందుల్లో ఉన్న ప్రతినెల మొదటి తేదీనే పెన్షన్ జీతాలు అందిస్తున్నామన్నారు గత ప్రభుత్వంలో పింఛన్దారులు పింఛన్ కోసం ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో 55 వేల పోస్టులు భర్తీ చేశామని 11 టీచర్ పోస్టులు నింపామన్నారు గత పది ఏళ్లలో టీచర్ల ప్రమోషన్లు బదిలీలు జరగలేదని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీనియారిటీ ఆధారంగా ఎటువంటి పైరవీలు లేకుండా పారదర్శకంగా పదోన్నతులు బదిలీలు చేశామన్నారు అన్ని శాఖల్లో పదోన్నతులు బదిలీలు పారదర్శంగా చేసిన ఘనత మా ప్రభుత్వనిదేనని అన్నారు. మూడు దశాబ్దాల పాటు ప్రజలకు సేవలు అందించిన విశ్రాంత ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపుని ఇస్తుందన్నారు గత మూడు దశాబ్దాల నుండి కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గ ప్రజల గుండెల్లో స్థానం కల్పించారని ప్రజలందరికీ రుణపడి ఉంటామన్నారు విశ్రాంత ఉద్యోగుల హెల్త్ కార్డు సమస్య న్యాయమైనదేనని మంత్రివర్గంలో ముఖ్యమంత్రితో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనాలకు నిధులు మంజూరు చేస్తామన్నారు. 60 ఏళ్లు నిండిన మీలో ఉన్న ఉత్సాహం చూసి తాను ఆశ్చర్యపోతున్నానని రాష్ట్రస్థాయిలో క్రీడలు నిర్వహించి అందరికీ విశ్రాంత ఉద్యోగులు ఆదర్శంగా నిలుస్తున్నారని కొని ఆడారు.అనంతరం నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో తనకు సంపూర్ణ మద్దతు ఇచ్చి రికార్డు స్థాయి మెజారిటీతో గెలిపించారని విశ్రాంత ఉద్యోగుల సమస్యలను మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు అనంతరం తన నిధుల నుండి గరి డే పల్లి విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనానికి 5 లక్షల నిధులు కేటాయించారు అంతకుముందు విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీ డా. సుధాకర్ మాట్లాడుతూ భారతదేశంలోనే తొలిసారిగా కోదాడలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు జరుగుతున్నాయని అదేవిధంగా పెన్షనర్ల పితామహుడు నకారే విగ్రహం కూడా కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలోనే ఏర్పాటు చేశారని ఇవిచారిత్రాత్మకంగా నిలిచిపోతాయన్నారు. ప్రభుత్వం తమ సమస్యలకు పరిష్కారానికి రాష్ట్ర సంఘంతో చర్చలు జరిపి పరిష్కరించేందుకు కృషి చేయాలి అన్నారు రాష్ట్రవ్యాప్తంగా 90 లక్షల మంది రిటైర్డ్ ఉద్యోగులు ప్రభుత్వానికి అండగా ఉంటారన్నారు క్యాష్ లెస్ హెల్త్ కార్డుల



సమస్య పరిష్కరించాలని, హెల్త్ కార్డుల కోసం వన్ పర్సెంట్ చెల్లించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

**ఆకట్టుకున్న సంస్కృతిక కార్యక్రమాలు...**

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల సందర్భంగా పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ప్రారంభ సమావేశ ఉత్సవాల్లో రిషి డాన్స్ అకాడమీ చిన్నారుల నృత్య ప్రదర్శనలతో పాటు విశ్రాంత ఉద్యోగుల కళాకారుల పాటలు పౌరాణిక ఏకపాత్రాభినయాలతో సభా ప్రాంగణం మారుమోగిపోయింది 33 జిల్లాల నుండి వందలాదిమంది ఉత్సవాలకు తరలివచ్చారు.

రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి, ఆల్ ఇండియా పెన్షనర్స్ సమాఖ్య జనరల్ సెక్రటరీ డాక్టర్ సుధాకర్ విశ్రాంత ఉదోగుల హెల్త్ కార్డులు, పీఆర్సీ, డీఏ లు , ఇతర సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ ఎమ్మెల్యే వెనేపల్లి చందర్ రావు, డీసీసీ బి మాజీ చైర్మెన్ ముత్వరపు పాండురంగారావు, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ చంద్ర శేఖర్ ,జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎర్నేని రామారావు, వేనే పల్లి శ్రీని వాస్, క్లబ్ అధ్యక్షుడు పట్టాభి రెడ్డి అన్ని జిల్లా ల అధ్య క్ష కార్య ధర్శులు, మండల బాద్యులు పాల్గొన్నారు.

## శ్రీధరియం ఆయుర్వేద వైద్య సేవలను వినియోగించుకోవాలి



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

శ్రీధరియం ఆయుర్వేద వైద్య సేవలను వినియోగించుకోవాలని శ్రీధరియం ఆయుర్వేదిక్ ఐ క్లినిక్స్ అండ్ పంచకర్మ సెంటర్ హైదరాబాద్ బ్రాంచ్ మేనేజర్ పవన్ కుమార్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని శంభో సోలార్ ఎనర్జీ సర్వీసెస్ కేంద్రంలో శ్రీధరియం ఆయుర్వేదిక్ ఐ క్లినిక్స్ అండ్ పంచకర్మ సెంటర్ ఆధ్వర్యంలో ఐ అండ్ జనరల్ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ వైద్య విధానంలో ఆయుర్వేదానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.తమకు తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలలో కూడా బ్రాంచ్ లు ఉన్నట్లు తెలిపారు.దేశవ్యాప్తంగా 35 బ్రాంచ్ లలో తాము వైద్య సేవలను అందిస్తున్నట్లు తెలిపారు.శ్రీధరియం ఆయుర్వేదిక్ ఐ క్లినిక్స్ అండ్ పంచకర్మ సెంటర్ నందు కంటి సమస్యలతో పాటు ఇతర దీర్ఘకాలిక రోగాలకు వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.ఆయుర్వేద వైద్యం ప్రాముఖ్యతను తెలిపేలా, అవగాహన కల్పించేందుకే ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సూర్యాపేట పట్టణ పరిసర ప్రాంత ప్రజలు తమ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు.అనంతరం కృష్ణదాస్ మాట్లాడుతూ మన శరీరంలో కళ్లు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.కంటి చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు.ఆయుర్వేద వైద్య విధానంలో అనేక వ్యాధులను నయం చేయవచ్చని తెలిపారు.శ్రీధరియం ఆయుర్వేదిక్ ఐ క్లినిక్స్ లో కంటి సమస్యలకు ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాశెట్టి భాస్కర్, దారం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఊట్కూర్ లో శక్తి ఫౌండేషన్ ఏర్పాటు కు అభినందనీయం




అక్షర విజేత నారాయణపేట జిల్లా/ఊట్కూరు

ఆపదలో ఉన్న వారి ఆరోగ్యం కోసం ఉచితంగా రక్త సరఫరా చేయడానికి శక్తి ఫౌండేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు (బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి) బొడిగెలి శ్రీనివాస్ అన్నారు.ఆదివారం ఉట్కూర్ మండల కేంద్రంలో ప్రారంభించిన శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అద్యక్షులు శివ ప్రసాద్ రెడ్డికి బీఎస్పీ తరపున 10 వేల విరాళం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మనుషుల ప్రాణాపాయస్థితిలో ఉన్నప్పుడు ఉచితంగా రక్తం పంపిణీ చేసి రోగుల ప్రాణాలు కాపాడడం గొప్ప విషయమన్నారు.సమాజసేవ కోసం ఏర్పాటైన ఫౌండేషన్ సేవలు మరింత విస్తరించడానికి పార్టీ తరపున ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అద్యక్షులు గౌతం,జోగిని వ్యతిరేక పోరాట కమిటీ రాష్ట్ర కన్వీనర్ హాజమ్మ, నారాయణ,బీఎస్పీ నాయకులు అజయ్,వెంకన్న ముదిరాజ్,ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ఆత్మీయ సమ్మేళనం



అక్షర విజేత, రాయికల్:

రాయికల్ మండలము భూపత్రిపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2001- 2002 సం:లో చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. స్నేహితుల ఆత్మీయ పలకరింపులు, గడిచిపోయిన విద్యాభ్యాస క్షణాలను నెమరు వేసుకొని మరపురాని జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. స్నేహాన్ని మించిన బంధం మరొకటి లేదని ఈ ఆత్మీయ సమ్మేళనం జరుపుకుంటున్నామని నాటి విద్యార్థులు నేటి యువతీ, యువకులు అన్నారు. స్నేహితులం ఒకరినొకరు కష్ట,సుఖాలలో పాలుపంచుకొని ఐక్యమత్యంగా కలిసి ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు.బాల్యంలో విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కామని. లక్ష్మణ్, గుర్రం శ్రీనివాస్ గౌడ్, సురేష్, బోల్లె చిన్నయ్య, మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, పూర్వ విద్యార్థులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## గరిడేపల్లి లో రోడ్డు ప్రమాదం ఇద్దరికీ గాయాలు

అక్షర విజేత గరిడేపల్లి



గరిడేపల్లి నుంచి నేరేడుచర్ల వైపుకు మోటార్ సైకిల్ పై వెళు తున్న ఇద్దరు వ్యక్తులు ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్ ను ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్లు సమాచారం ఇద్దరు ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు కావడంతో 108లో ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.

గాయపడిన వ్యక్తులు నేరేడుచర్ల పట్టణానికి చెందినవారుగా తెలుస్తుంది.

# క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు కలిసి పనిచేసి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలి

**ది సూర్యాపేట క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్**

**కన్నులపండువగా క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సభ్యుల ప్రమాణ స్వీకారం**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

సూర్యాపేట పట్టణంలోని క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు ఐకమత్యంతో కలిసి మెలిసి పనిచేసి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ది సూర్యాపేట క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృ పాకర్ అన్నారు. ఆదివారం సూర్యాపేట క్లాత్ మర్చంట్ అసోసియేషన్ కమిటి సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమం కన్నులపండువగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో గండూరి కృపాకర్ మాట్లాడుతూ గతంలో అనేక సమస్యల పైన అసోసియేషన్ ఐకమత్యంతో పోరాటం చేసిందని అన్నారు. మున్సిపల్ ట్రేడ్ లైసెన్స్ ల విషయంలో రాష్ట్రంలోని ఇతర జిల్లాల అసోసియేషన్ లతో కలిసి పనిచేద్దామని అన్నారు. యూనియన్ పాత భవనం అమ్మిన తరువాత కొత్త భవనం కోసం సంవత్సరం పాటు వెదికిన తరువాత నూతన భవనం కొనుగోలు చేసినట్లు చెప్పారు. నూతన భవనం కొనుగోలు మరమ్మత్తులకు అసోసియేషన్ సభ్యులు ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సహాయం చేశారని వారందరికి ధన్యవాదములు తెలిపారు. నూతన భవనం కొనుగోలు సందర్భంగా తమకు సహకరించిన సిఎం ఆర్ షాపింగ్ మాల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ ప్రస్తుతం వ్యాపార రంగంలో నూతన ప్యాషన్లకు అనుగుణంగా కొత్త స్టాక్ తీసుకుని వచ్చి, తక్కువ లాభాలతో అమ్మే దుకాణాలను ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. ప్రస్తుత పోటి ప్రపంచంలో కస్టమర్ లతో మర్యాదపూర్వకంగా మాట్లాడుతూ వ్యాపారం అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సూర్యాపేట అధ్యక్షులు గా గండూరి కృపాకర్, ఉపాధ్యక్షులుగా గుంటి మధుసూధన్, సాగిరాజు మధుసూదన్, సయ్యద్ షఫి, ప్రధాన కార్యదర్శి శింగిరికొండ ప్రదీప్ కుమార్, ప్రధాన సలహాదారులు గండూరి శంకర్, శింగిరికొండ రవీందర్, మొరిశెట్టి కోటేశ్వరరావు, ఈగ వెంకటేశ్వర్లు, కర్నాటి సురేందర్, కోశాధికారి అనంతుల రాజేశ్వర్,సహాయ కార్యదర్శి బొమ్మగాని సైదులు, సంయుక్త కార్యదర్శి తేలుకుంట్ల చంద్రశేఖర్, దాసరి రమేష్,పిఆర్ వొ పాపని యాదగిరి, కార్యవర్గ సభ్యులు మొరిశెట్టి సత్యనారాయణ, కందిబండ శ్రీను, శ్రీరంగం శ్రీనివాసు, మహేందర్ కర్ ప్రకాష్,కాట్కర్ సత్యనారాయణ, పెండెం రామమూర్తి,ఈగ దివాకర్, ఈగ శ్రీనివాస్,వజినేపల్లి రామారావు, యలగందుల గౌతమ్, గోలి వెంకటేష్, ఉప్పల నరసింహారావు,అబ్దుల్ జహీర్, మహమ్మద్ జానిపాషా, ఎలగందుల శ్రీనివాస్, బాల్నె క్రాంతి కుమార్ లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం అసోసియేషన్ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.





# తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశం

**జర్నలిస్టులకు అండగా టీజేయు - కప్పర ప్రసాద్ రావు**

**అక్షర విజేత గజ్వేల్ :**

జర్నలిస్టులకు అండగా టీజేయు ఉంటుందని టిజెయు రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాద్ రావు అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో ఒక ప్రైవేట్ వ్యవసాయ క్షేత్రంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సమావేశం టీజేయు సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మరాఠీ కృష్ణమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీజేయు రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాద్ రావు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధి జర్నలిస్టులు అని, ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతున్న జర్నలిస్టులకు అండగా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఉంటుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడుతూ తప్పు చేసిన జర్నలిస్టులకు శిక్ష తప్పదని అనడం స్వాగతిస్తున్నామని, అలాగే నికార్సైన జర్నలిస్టులను దూషించడం తగదని అన్నారు. జర్నలిస్టులు సమాజంలో జరిగే వివక్షత ఎత్తిచూపాలని ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతున్న జర్నలిస్టులకు తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఎప్పటికీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి,గుడాల శేఖర్ గుప్త, ఎల్లం రాజు, మహేష్, శ్రీనివాస్,సాగర్, సీ హెచ్ సత్యం,ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



# స్పీకర్ అంటే బిఆర్ఎస్ నాయకులకు గౌరవం లేదు

**జగదీష్ రెడ్డి శాసనసభ సభ్యత్వం రద్దు చేయాలి**

**జగదీశ్ రెడ్డి, కేటీఆర్‌ల దిష్టిబొమ్మల దహనం**

**కాంగ్రెస్ పార్టీ నవాబ్ పెట్ మండల**

**అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షులు మీనేపల్లి శివప్రసాద్**





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

దళితులంటే బిఆర్ఎస్ నాయకులకు చిన్న చూపు అని కాంగ్రెస్ పార్టీ నవాబ్ పెట్ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షులు మీనేపల్లి శివప్రసాద్ అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ల దిష్టిబొమ్మలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నవాబ్ పేట్ మండల కేంద్రంలో దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిండు అసెంబ్లీలో అత్యంత గౌరవమైన హోదాలో ఉన్న స్పీకర్ పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడిన జగదీశ్వర్ రెడ్డి ని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడమే కాకుండా శాసన సభ సభ్యత్వాన్ని పూర్తిగా రద్దు చేయాలని అన్నారు. దళిత స్పీకర్ అయినందుకే ఆయనపై అగ్రకులానికి చెందిన జగదీశ్వర్ రెడ్డి చిందులు వేయడం తగదని హెచ్చరించారు. జగదీశ్వర్ రెడ్డి దళిత జాతికి వెంటనే క్షమాపణ చెప్పాలని, లేని ఎడల ఆయనను అడుగడుగునా అడ్డుకుంటామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులకు దళితులు అంటే గౌరవం లేదని మరోసారి అసెంబ్లీలో రుజువయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నవాబ్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, పోలీస్ మధుసూదన్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు తలారి శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శివంపేట మండల కేంద్రంలో కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో!!



**అక్షర విజేత ,శివంపేట.**

శివంపేట మండల కేంద్రంలోని నర్సాపూర్ తూప్రాన్ ప్రధాన రహదారి పైన టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మలను టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ శాసనసభ సభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను దళితుడని ఓరవలేక ఏకవచనంతో మాట్లాడి సభ మర్యాదలను తుంగలో తొక్కి నందుకు నిరసనగా కేటీఆర్ మరియు జగదీశ్ రెడ్డి ల దిష్టిబొమ్మలను దగ్ధం చేశామని శివం పేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజ కవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, శివం పేట్ మండల పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, శివంపేట మండలం సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, వారాల గణేష్, దొంతిశ్రీనివాస్, శివంపేట మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమంలో పాల్గొన్నారు.



## గిరిజన చిన్ననాటి మిత్రునికి ఆర్థిక సహాయం అందజేసిన మిత్రులు!!



**అక్షర విజేత ,శివంపేట.**

శివంపేట మండల కేంద్రంలోని తలపల్లి గడ్డ తండా ధనావత్ రామచంద్రనాయక్ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని స్థానికుల ద్వారా చిన్ననాటి బాల్య రాంచందర్ నాయక్ కుటుంబానికి18702 రూపాయలు చిన్ననాటి బాల్యమిత్రులు అందజేశారు. బాల్య మిత్రులు బాలాజీ నాయక్, డాక్టర్ ఎల్ నారాయణ, వి కృష్ణ, కర్రె మోహన్, కర్ర గోవింద్, గణపతి రవికుమార్ మూడు రవి నాయక్ డి సికందర్ డి వసంత్ నాయక్ కే రాజేందర్ బి సికిందర్ అజయ్ రెడ్డి ఎస్ భాస్కర్ ఈ రాజిరెడ్డి రాజు రాథోడ్, భీమ్రావు నాయక్ డి రవికుమార్ రాథోడ్, డి సురేష్, అమర్ సింగ్ నాయక్ శివరాం నాయక్ దేవ్ సింగ్ నాయక్ పి సంతోష్ నాయక్, బబుల్నాథ్ నాయక్ తుకారం ఆర్టీసీ కండక్టర్, సంతోష్ శ్రీనివాస్ బాబురావు శ్రీను నాయక్ డి రవికుమార్, ప్రభుత్వ ఉద్యోగి సమన్వయకర్త భారతి సురేష్ నాయక్ తదితరులు ఆర్థిక సహాయం అందజేశారు.

## స్టేషన్ గణపురం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి



**అక్షర విజేత జనగామ ప్రతినిధి:**

కడియం శ్రీహరి నియోజకవర్గమైన స్టేషన్ గణపురం కాంగ్రెస్ పార్టీ జరిగిన భారీ బహిరంగ సభను ప్రజలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయడం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కడియం శ్రీహరి నాయకత్వాన్ని బలపరచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్టాల్స్ ని సీఎం రేవంత్ రెడ్డి సందర్శించడం జరిగింది కడియం శ్రీహరి గారి నాయకత్వాన్ని బలపరిస్తే నియోజకవర్గ అభివృద్ధి అన్ని విధాల సహకారం అందిస్తానని సభాముఖంగా సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగింది ఈ భారీ బహిరంగ సభకు ఉమ్మడి వరంగల్ జిల్లా అన్ని గ్రామాల నుండి ప్రజలు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావడం జరిగింది

# సీఎం రేవంత్ వి సోది ముచ్చట్లు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

: సీఎం రేవంత్ రెడ్డి రైతులకు రైతు బందు ఇవ్వడు, రైతు భరోసా లేదు, సాగు నీరు ఇవ్వకుండా సోది ముచ్చట్లు చెబుతున్నాడని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రంజాన్ తోఫాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకివ్వడం లేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్ కు ఉదయం నుంచి రాత్రి వరకు కేసీఆర్ జపం చేస్తున్నాడన్నారు. రోజు రోజుకు కేసీఆర్ బలం పెరుగుతుందని తెలిపారు. స్టేట్ ఫుచర్ రేవంత్ కాదని.. తెలంగాణ హిస్టరీ కేసీఆర్.. తెలంగాణ ఫుచర్ కేసీఆర్ అని తెలిపారు. బీఆర్ఎస్ అంటేనే మత సామరస్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు, ఉద్యోగాలు ఇవ్వకుండా ఉట్టి మాటలతో టైం పాస్ చేస్తున్నారని అన్నారు. గౌరవం అనేది మన ప్రవర్తనను బట్టి ఉంటుందన్నారు. కేసీఆర్ మాట్లాడితే జనం టీవీల ముందు క్యూ కడతారని, రేవంత్ మాట్లాడితే జనం టివి లు మ్యూట్ చేస్తున్నారని తెలిపారు. కెసిఆర్ తో రేవంత్ ఎక్కడా సరిపోరని భవిష్యత్తు మళ్ళీ కేసీఆర్ దే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గణేష్ గుప్తా, జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే షకీల్ భార్య అయేషా, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన ముత్యాల సునీల్ కుమార్



అక్షర విజేత, మోర్తాడ్ :

మోర్తాడ్ మండలంలోని పాలెం దోనపాల్ గ్రామానికి చెందిన పలు బాధిత కుటుంబాలను ఆదివారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పరామర్శించారు. పాలెం గ్రామానికి చెందిన కొత్తపల్లి నర్సారెడ్డి వాళ్ళ అత్తమ్మ గంగు ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని ప్రకటించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన టీచర్ రాజేందర్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. దొనపాల్ గ్రామానికి చెందిన సంజీవరెడ్డి అమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అయిన వెంట మోర్తాడ్ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు పరామర్శ

అక్షర విజేత, మోర్తాడ్ :




కమ్మర్ పల్లి మండల కేంద్రానికి చెందిన అజయ్ చికెన్ సెంటర్ పనిచేస్తున్న అనిల్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయరాని విషయాన్ని తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఆదివారం పరామర్శించి బాధితుడు ఆరోగ్య విషయం తెలుసుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

• సండే వైబ్స్..

# ప్రకృతి ఆహ్లాదానికి పక్షులు చిహ్నం!

## మానసిక ఆనందం పొందొచ్చు



అక్షర విజేత, హైదరాబాద్:

- కిలాకిలా రావాలతో ఎంతో ఉల్లాసం
- ఎక్స్‌వేదికగా ఫొటోలు షేర్ చేసిన మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్

కిలకిలలాడే పక్షులు ప్రకృతి స్వర్గానికి చిహ్నమని బీఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ, గ్రీనిండియా చాలెంజ్ వ్యవస్థాపకుడు జోగినపల్లి సంతోష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఎక్స్ వేదికగా పక్షుల ఫొటోలను షేర్ చేశారు. సండే వైబ్స్ అంటూ పెట్టిన ఈ ఫొటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. కాగా, ప్రకృతిని కాపాడటం, పక్షుల సంరక్షణ, కిలకిలలాడే పక్షులను ఆస్వాదించడంపై సంతోష్ కుమార్ ప్రజలకు అవగాహన కల్పిస్తుంటారు. ఈ ఆదివారం పక్షుల ఫొటోలను పోస్టు చేశారు.









**పక్షి స్వరాలు.. మానసిక ఉల్లాసాన్నిస్తాయి**

పక్షులు లేని ప్రకృతి అంటే జీవితం లేని ప్రకృతి అని నిపుణులు చెబుతుంటారని జోగినపల్లి సంతోష్ పేర్కొన్నారు. పక్షుల మ నుగడ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం కోసం గ్రీన్ ఇం డియా చాలెంజ్ లో అంతర్భాగమన్నారు. ఇది అందరికీ ప్రేరణని స్తుందని తెలిపారు. పక్షుల కిలకిలా రావాలు వినడం ఎవరికైనా ఆనందాన్ని కలిగిస్తుందనడంలో సందేహం లేదని, పక్షులు చేసే శబ్దాలు వినడంతో మనసు కుదుట పడుతుందని పేర్కొన్నారు. ఏ మాత్రం అవకాశం ఉన్నా అందమై ప్రకృతిని ఆస్వాదించాలని , భిన్నమైన పక్షుల స్వరాలను వింటే మానసిక ఉల్లాసం పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారని తన పోస్టులో పేర్కొన్నారు.

# దేశ ఆర్థిక స్థితి,గతులపై పార్లమెంటులో చర్చ

నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న 2025-26 కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. మొత్తం రూ.50.65 లక్షల కోట్ల కేటాయింపు ఉన్న ఈ బడ్జెట్ ప్రసంగం గురజాడ అప్పారావు మాటలతో ప్రారంభమైనా, అసలు విధానాలు కార్పొరేట్లకు లాభదాయకంగా ఉండేలా రూపొందించబడ్డాయి. గత దశాబ్దంగా ప్రభుత్వం తన విధానాల ద్వారా దేశ ఆర్థిక వనరులను కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెట్టడం, ఆర్థిక అసమానతలను మరింతగా పెంచడం కొనసాగిస్తోంది.

**ఆర్థిక లోటు:ఎవరికీ ప్రయోజనం ?**

ఈ బడ్జెట్‌లో బకాయిలు మినహా ప్రభుత్వ మొత్తం ఆదాయం రూ.34.96 లక్షల కోట్లు కాగా, నికర పన్ను ఆదాయం రూ.28.37 లక్షల కోట్లు. అయితే, ఖర్చు ఆదాయాన్ని మించిపోవడంతో స్థూల ఆర్థిక లోటు 4.4 శాతంగా ఉంది. దీనిని భర్తీ చేయడానికి ప్రభుత్వం రూ.11.54 లక్షల కోట్ల రుణాలను పొందాలని నిర్ణయించింది. దీనివల్ల దేశ ఆర్థిక వ్యవస్థ మరింత అప్పులపాలవ్వగా, నష్టాలను ప్రజలు భరించాల్సి వస్తుంది.

**వ్యవసాయం రంగంలో : రైతుల డిమాండ్లను విస్మరించిన ప్రభుత్వం**

దేశంలోని 46 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడినా, వ్యవసాయ జిడిపి వాటా కేవలం 16 శాతం. కనీస మద్దతు ధర (ఎమ్ఎస్‌పీ)కు చట్టబద్ధత కల్పించాలన్న రైతుల డిమాండ్‌ను ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోలేదు. 'పిఎం ధన్ ధాన్య కృషి యోజన' పేరుతో 100 జిల్లాల్లో వ్యవసాయ అభివృద్ధికి ప్రణాళికలు ప్రకటించినా, ఇవి ప్రైవేట్ సంస్థల లాభాలను పెంచేలా ఉన్నాయి. కాల్డ్ స్టోరేజ్, ఎయిర్ కార్గో సదుపాయాలు మెరుగుపరచడం రైతులకు కాకుండా వ్యవసాయ కార్పొరేట్ సంస్థలకు లాభించే విధంగా ఉంటాయి.

**ఎమ్ఎస్ఎమ్ఈ లకు ఏపాటి మద్దతు ?**

సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎమ్ఎస్ఎమ్ఈలు) 7.5 కోట్ల మందికి ఉపాధి కల్పిస్తున్నా, డీమోనిటైజేషన్, జి.ఎస్.టి ప్రభావంతో వేలాది పరిశ్రమలు మూతపడ్డాయి. బడ్జెట్‌లో ఎమ్ఎస్ఎమ్ఈల పెట్టుబడులు, టర్నోవర్ పరిమితులను పెంచుతామని ప్రకటించినా, ఇవి పెద్ద కంపెనీలకే ప్రయోజనకరంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. భారత బొమ్మల పరిశ్రమను 'గ్లోబల్ బ్రాండ్' చేయాలన్న ప్రయత్నం స్థానిక తయారీదారుల కంటే కార్పొరేట్ సంస్థలకు లాభించేలా ఉంది.

**ప్రైవేటీకరణ లక్ష్యంగా పెట్టుబడులు :**

పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పి.పి.పి) ద్వారా రూ.10 లక్షల కోట్ల ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ రంగానికి తక్కువ ధరకే అప్పగించనున్నారు. గత అనుభవాల ప్రకారం, ఈ విధానం లాభాలను కార్పొరేట్ సంస్థలకు తిప్పి, నష్టాలను ప్రజలపై మోపేలా ఉంటుంది.

**విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్.డి.ఐ ) గమ్యం ఎటువైపు?**

భీమా రంగంలో ఎఫ్.డి.ఐ పరిమితిని 74 శాతం నుండి 100 శాతానికి పెంచడం విదేశీ కార్పొరేట్ సంస్థలకు మేలు చేసేలా ఉంది. ఇది దేశీయ కంపెనీలను దెబ్బతీసే ప్రమాదం ఉంది.

**ఆదాయపు పన్నులో: సామాన్యులకు ఊరటేది ?**

పన్నుల సరళీకరణ పేరుతో కొన్ని కంపెనీలకు లబ్ధి కల్పించినా, సామాన్య ప్రజలకు ఎలాంటి ఊరట ఇవ్వలేదు. 8 టారిఫ్ రేట్లను తొలగించడం, కొన్ని జీవనావసర వస్తువులపై పన్నులను పెంచడం సాధారణ ప్రజలపై భారం పెంచేలా ఉంది.

**విద్య, ఆరోగ్య రంగాలపై: ప్రభుత్వ నిర్లక్ష్యం**

ప్రభుత్వ పాఠశాలలు మూసివేయడం కొనసాగుతూనే ఉంది. 'భారత్ భాషా పుస్తక పథకం' ద్వారా డిజిటల్ విద్యా సామగ్రిని అందిస్తున్నా, మౌలిక వసతుల్లేని ప్రభుత్వ విద్యాసంస్థలకు ఇది పెద్దగా ఉపయోగపడదు.

ఆరోగ్యరంగంలో డే కేర్ క్యాన్సర్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించినా, ప్రజా దవాఖానలకు తగిన నిధులు కేటాయించకపోవడం వల్ల దీని ప్రయోజనం తక్కువ.



**కార్పొరేట్ లాభాల కోసం ప్రజలను బలి పెట్టడం తగదు:**

2025-26 బడ్జెట్ కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలను మాత్రమే లక్ష్యంగా ఉంచిన విధంగా రూపొందించబడింది. అభివృద్ధి పేరిట వ్యవసాయ, ఎమ్ఎస్ఎమ్ఈ, విద్య, ఆరోగ్య రంగాలను బలహీనపరుస్తూ, ప్రజా సంక్షేమాన్ని విస్మరించడం కొనసాగుతోంది.

గురజాడ అప్పారావు మాటలను బడ్జెట్ ప్రారంభంలో ప్రస్తావించినా, అసలు విధానాలు కార్పొరేట్ సంస్థల అధికారం పెంచి, సామాన్య ప్రజల జీవితాలను మరింత కష్టతరంగా మార్చేలా ఉన్నాయనే విషయంలో సందేహమే లేదు.

లిడా. కోలాహలం రామకిశోర్
9849328496

